క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధుల, ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక వైఎస్సార్ భవన్‌లో జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఎంసీ చైర్మన్ సాల్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై సమీక్షా జరుగుతుందన్నారు. సమావేశానికి ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని 135 పంచాయతీల్లో ఉన్న వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, సొసైటీ చైర్మన్లు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరక్టర్లు, నాయకులు, పార్టీ వివిధ విభాగాల్లో పదవుల్లో ఉన్నవారు, కార్యకర్తలు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

వరుస చోరీలతో హడలిపోతున్న రైతులు

కురిచేడు: మండలంలోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు వరుసగా చోరీలు జరుగుతుండటంతో రైతులు హడలిపోతున్నారు. తాజాగా మండలంలోని కాటంవారి పల్లె గ్రామంలోని పొలాల్లో సుమారు 10 మంది రైతులకు చెందిన లక్షరూపాయల విలువచేసే విద్యుత్ తీగ చోరీకి గురైంది. వారం రోజుల్లో మండలంలో బోధనంపాడు గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పగలగొట్టి తీగను చోరీ చేశారు. దొంగలను పట్టుకోవాలని, రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు.

వల్లూరమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న వల్లూరమ్మతల్లి

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు ఉమాశంకర్ అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. గోత్రనామార్చనల అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వల్లూరమ్మ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసులు, ఆలయ ఈఓ రమేష్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేత



దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందిస్తున్న వెంకయ్య

టంగుటూరు: కొండపి మండలం కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు అనుమాల మహేంద్రనాథ్‌కు ట్రైసైకిల్ మంజూరు చేయించి, వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జిల్లా కార్యదర్శి మన్నం వెంకయ్య చేతులమీదుగా ఆదివారం అందించారు. వెంకయ్య మాట్లాడుతూ.. దివ్యాంగుల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో దివ్యాగుల సంఘ జిల్లా నాయకులు పసుమర్తి రాజేషు, కసుకుర్తి నవీన్, పల్లి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



మర్లపాడులో ర్యాలీలో పాల్గొన్న నాయకులు, అధికారులు

టంగుటూరు: కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాయపాటి అజయ్, కొండపి అసెంబ్లీ కన్వీనర్ మిడసక బాలకోటయ్య సూచించారు. మండలంలోని మర్లపాడు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర, ర్యాలీ ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో మర్లపాడు సర్పంచ్ తాళ్లూరి ఆశీర్వాదం, ఈఓఆర్డీ నర్రా జగదీషబాబు, వైద్యులు దివ్యశ్రీ, తన్నీరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



ఎస్టీయూ నాయకులతో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలోనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా విద్యా వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక సౌకర్యాలు, పేద విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం వంటి బృహత్తర కార్యక్రమాలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసినట్లు వివరించారు. కనిగిరిలో ఎస్టీయూ సంఘం కార్యాలయ భవనం ఏర్పాటుకు స్థల కేటాయింపు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎస్టీయూ నాయకులు తెలిపిన వివిధ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాశాఖ డైరక్టర్ ప్రవీణ్ ప్రకాష్ పాఠశాలల తనిఖీలతో ఉపాధ్యాయులు మానసిక వత్తిడికి గురవుతున్నారన్నారు. బోధనేతర పనుల వల్ల ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బీసీహెచ్ వెంకటేశ్వరరావు, ఎంఈఓల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రామిరెడ్డి, ఎంఈఓలు జి. కరుణకుమారి, జి.సంజీవి, రాజాల కొండారెడ్డి, ఆర్ శ్రీనివాసరావు, యువీ నారాయణరెడ్డి, డీవీ సుబ్బారావు, ఎస్టీయూ మాజీ రాష్ట్ర నాయకులు బ్రుంగి సుబ్రహ్మణ్యం, కోటపాటి జనార్ధన్, దస్తగిరి, డీఆర్ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

- ఓట్లు తొలగించే కుట్రలు చేయడం టీడీపీకి వెన్నతోపెట్టిన విద్య
- ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే పెద్దనాయకుడివి అయిపోవు
- టీడీపీ నాయకులకు వైఎస్సార్‌సీపీ నాయకుల హితవు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కందుకూరు: ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డిపై, నాయకులపై అసత్య ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనే తెలుగుదేశం పార్టీ లక్ష్యం నెరవేరదని, ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిపై విమర్శలు చేసే ముందు టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు తన స్థాయిని తెలుసుకుని మాట్లాడాలంటూ పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు హితవు పలికారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి, మండల జెసియస్ కోఆర్డినేటర్ చీమల రాజా మాట్లాడుతూ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ప్రోత్సాహంతో టీడీపీ ఓట్లు తొలగిస్తున్నారని టీడీపీ ఇన్‌చార్జి నాగేశ్వరరావు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పలుకూరులో చనిపోయిన వ్యక్తి పేరుతో వైఎస్సార్ సీపీ ఫామ్–7 పెట్టినట్లు ప్రచారం చేస్తున్నారని, చనిపోయిన వ్యక్తి ఫామ్–7 పెడితే ఆ దరఖాస్తు చెల్లదనే విషయం ఆయన తెలుసుకోవాలన్నారు. దీన్ని బట్టే నాగేశ్వరరావుకి ఎంతమాత్రం రాజకీయ అవగాహన ఉందో అర్థమవుతుందని చెప్పారు. అలాగే ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధే చేయనట్లు ప్రచారం చేసే ముందు 2014–19 వరకు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గానికి ఏమి చేసిందో చెప్పాలన్నారు. సుందరయ్యనగర్‌కు తాము మంచినీరు ఆపినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని, కాలనీకి మంచినీరు తోలే మున్సిపల్ ట్యాంకర్ మరమ్మతులకు గురి కావడంతో ఒక్కరోజు మాత్రమే నీటిని సరఫరా నిలిచిందన్నారు. నీరు సరఫరా కాకుండా అడ్డుకున్నామని నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ అన్నారు. తుఫాన్‌కు ఇబ్బంది పడ్డ సుందరయ్యనగర్ కాలనీవాసులకు భోజనం దగ్గర నుంచి దుప్పట్ల వరకు తాము సమకూర్చామని వివరించారు. ఒకపక్క దొంగ ఓట్లు చేర్చుకుంటూ, వైఎస్సార్ సీపీ ఓట్లు తొలగించాలని అధికారులపై ఒత్తిడి తెస్తూ మరోపక్క వైఎస్సార్ సీపీ ఓట్లు తొలగించేందుకు కుట్ర చేస్తుందని దుష్ప్రచారం చేయడం టీడీపీకే చెల్లిందని, ఇటువంటి కుట్రలను సాగనీయమని పట్టణ జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్ అన్నారు. టీడీపీ అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వివరించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగవరపు వెంకట్రావ్, వక్ఫ్‌బోర్డు మెంబర్ సంధాని, నాయకులు గణేశం గంగిరెడ్డి, మహబూబ్‌బాషా, ఉప్పుటూరి నాగేశ్వరరావు, నగళ్ల నారయ్య, పాశం కొండయ్య, బల్లిపల్లి మాల్యాద్రి, రహీం, కోటేశ్వరరావు, మహిళా నాయకురాలు కామాక్షినాయుడు, ఆదిలక్ష్మి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా పనిచేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ప్రజా ప్రతినిధులు, నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు సమష్టిగా పనిచేసి వార్డులో వైఎస్సార్ సీపీకి మెజార్టీ తీసుకుని రావాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో 8, 9వ వార్డు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ వార్డులో పార్టీ శ్రేణులంతా సమన్వయంగా పనిచేయాలన్నారు. బూత్ లెవల్‌లో ఓటర్ల జాబితా పరిశీలన చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలిసి వారు పొందిన లబ్ధిని వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు నిచ్చే విధంగా లబ్ధిదారులను చైతన్య వంతులు చేయాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎస్‌కే జీలాని, షఫి ఆజాద్, పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, నాగూర్‌వలి, బాబు, సూరజ్, నాగూర్‌బీ, భారతి,గృహ సారథులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

జరుగుమల్లి: మండల పరిధిలోని కామేపల్లిలో పోలేరమ్మ దేవాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పంచామృత అభిషేకం అనంతరం అమ్మవారి మూల విరాట్‌ని అర్చకులు శ్రీనివాస శర్మ పుష్పాలతో అలంకరించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈఓ రావెళ్ల శివశంకర్, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు మండల సమావేశం

ఉలవపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చెంచమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. మండల పరిధిలోని అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో మహానివేదన, గోపూజ



గోపూజలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన కార్యక్రమం రుత్వికులు మంకాల సత్యనారాయణ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవుకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ముందుగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి అభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. స్వామి గర్భాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం భజంత్రీల మేళతాళాలనడుమ ఆలయం చుట్టూ నైవేద్యంతో ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకోగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ అధ్యక్షునిగా వేణుగోపాలరావు



ఏపీటీఎఫ్ మండలశాఖ సభ్యులు

గుడ్లూరు: ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షునిగా కుంచాల వేణుగోపాల్ రావు ఎన్నికయ్యారు. స్థానిక ప్రాథమిక మెయిన్ పాఠశాలలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల శాఖ సమావేశం నిర్వహించారు. మండల నూతన కమిటీని కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఎస్.ఎన్ ప్రసాద్, అధ్యక్షులుగా కుంచాల వేణుగోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శిగా గొర్ల కొండయ్య, ఉపాధ్యక్షులుగా యాసిన్ బాషా, రవీంద్రారెడ్డి, జ్యోతి, జిల్లా కౌన్సిలర్లుగా నాగేశ్వరరావు, జయంత్‌కుమార్, శ్రీదేవి, కార్యదర్శులుగా మాల్యాద్రి, చంద్రశేఖర్, సత్యమూర్తి, శారద, ఆడిట్ కమిటీ సభ్యులుగా మహేశ్వరి, మాధురిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనిగర్ల శ్రీనివాసులు, గురునాథశర్మ, కుటుంబరావు పాల్గొన్నారు. మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

గుడ్లూరు: కోడి పందేల స్థావరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన మండలంలోని రామాపట్నం–కర్లపాలెం గ్రామాల మధ్య సముద్ర తీరం దగ్గర ఆదివారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళితే. రామాయపట్నం–కర్లపాలెం గ్రామాల మధ్య కోడి పందేలు వేస్తున్న సమాచారం అందుకున్న ఎస్సై ప్రసాదరెడ్డి తన సిబ్బందితో కలిసి దాడిచేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని మూడు కోళ్లు రూ.3,500 నగదు స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారిని కందుకూరు కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న రాము తదితరులు

సింగరాయకొండ: మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీలోని ప్రేమజ్యోతి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దివ్యాంగులు నిర్మించిన భవనంలో ఆదివారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శీలం రాము హాజరై కేక్ కట్ చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దళితుల అభ్యున్నతికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. దివ్యాంగులు మధుకృష్ణ, చుక్కా కిరణ్‌కుమార్, కొక్కిలిగడ్డ హనుమంతరావు, అల్లాభక్షు, శీలం ప్రవీణ్, శీలం ప్రభాకర్ పాల్గొన్నారు.

బెల్టుషాపుల నిర్వాహకులు అరెస్టు



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

హనుమంతునిపాడు: మండల కేంద్రంలో బెల్టుషాపులపై దాడులు నిర్వహించి ఇద్దరినీ అరెస్టు చేశారు. వచ్చిన సమాచారం మేరకు నాళి కొండయ్య, పోలిచర్ల చెన్నమ్మలు అక్రమంగా మద్యం అమ్ముతున్నటు సమాచారం రావడంతో దాడి చేశారు. దాడిలో కొండయ్య వద్ద 10 బాటిళ్లు, చెన్నమ్మ వద్ద 7 బాటిళ్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై శివనాగరాజు తెలిపారు.



సభా స్థలి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

20న ఏఎంసీ చైర్మన్ సన్మాన సభ

- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బుర్రా, పార్టీ శ్రేణులు
- సుమారు 12 వేల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు

కనిగిరి రూరల్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చింతంగుంట్ల సాల్మన్ రాజు ప్రమాణ స్వీకారోత్సవ సభ ఈ నెల 20న బుధవారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. ఈమేరకు స్థానిక పామూరు రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ ఆఫీసు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో సభ వేదిక ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, పార్టీ శ్రేణులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశీస్సులతో కనిగిరి ఏఎంసీ చైర్మన్ పదవి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చింతంగుంట్ల సాల్మన్‌కు ఇచ్చినట్లు తెలిపారు. సామాజిక సాధికారతలో భాగంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తర్వాత ప్రాధాన్యత కల్గిన ఏఎంసీ చైర్మన్ పదవిని బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి అందచేసినట్లు వెల్లడించారు. పార్టీ కష్టపడి, నిబద్ధతగా పనిచేసిన వారికి తప్పక గుర్తింపు లభిస్తోందన్నారు. ఏఎంసీ చైర్మన్‌గా సాల్మన్ రాజు ప్రమాణ స్వీకారోత్సవ సభకు మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు, పార్టీ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. సుమారు 12 వేల మంది ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, వాసవీ సత్రసముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పెన్నా వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షుడు మాలీ యాదవ్, సీహెచ్ కిషోర్, కౌన్సిలర్లు దేవరాజ్, దాసరి మురళీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గంటా మోహన్

కందుకూరు: రాష్ట్రీయ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం జరుగుతుందని ఎస్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గంటా మోహన్ అన్నారు. ఎస్టీయూ 77వ కౌన్సిల్ సమావేశం ఆదివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఉద్యమ శిక్షణా తరగతుల ద్వారా సంఘాన్ని బలోపేతం చేయవచ్చునని, రాష్ట్రస్థాయిలో వివిధ సమస్యల పట్ల జరుగుతున్న ప్రాతినిధ్యాలు, చేస్తున్న పోరాటాల గురించి ఆయన వివరించారు. ప్రధానంగా సర్వశిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు, అంగన్‌వాడీ ఉద్యోగులకు ఎస్టీయు అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి వై అశోక్‌బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడారు. అనంతరం పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కందుకూరు మండల అధ్యక్షునిగా ఎస్‌కే ఆరిఫ్, గల్లా వెంకట్రావ్, ఆర్థిక కార్యదర్శిగా భూమా శ్రీను ఎన్నికయ్యారు. నేతివారిపాలెం మండల అధ్యక్షునిగా కేపీ జాన్సన్, ఎస్‌కే బాబు, చిన్నయ్యలు, గుడ్లూరు మండల అధ్యక్షునిగా పి.మునిస్వామి, ప్రధానకార్యదర్శిగా జి.శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. లింగసముద్రం మండల అధ్యక్షునిగా చాట్ల ప్రదీప్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా ఎం రామయ్య, ఆర్థిక కార్యదర్శిగా వై విజయకుమార్‌లు ఎన్నుకున్నారు. సీహెచ్ ఆదినారాయణ, వి.మురళి, అవిబుల్లా, ఉపాధ్యాయవాణి జిల్లా కన్వీనర్ యస్ మాల్యాద్రి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సురేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ



దుప్పట్లు పంపిణీచేస్తున్న ఆర్డీవో, డీఆర్‌డీఏ పీడీ

వెలిగండ్ల: వెలిగండ్ల విముక్తి తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం పేదలకు చీరలు పంపిణీ చేశారు. వెలిగండ్ల ఎంపీడీఓ టి.సుకుమార్ ఎస్తేరు రాణి దంపతుల ఆధ్వర్యంలో దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్, డీఆర్‌డీఏ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్ కనిగిరి దుర్గంబాప్టిస్ట్ చర్చి స్టాండింగ్ కమిటీ వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ ఏసుక్రీస్తు గురించి సందేశం అందించారు. అనంతరం ఆర్డీఓ జాన్ ఇర్విన్, డీఆర్‌డీఏ పీడీ తేళ్ల రవికుమార్, ఎంపీడీఓ టి.సుకుమార్ ఎస్తేరురాణి దంపతులను విముక్తి తెలుగు బాప్టిస్ట్‌చర్చి సంఘస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విముక్తి బాప్టిస్ట్‌చర్చి పాస్టర్ జోసఫ్ సిద్ధార్థ, సర్పంచ్ టి.సురేష్‌బాబు, కనిగిరి దుర్గం బాప్టిస్ట్ చర్చి పాస్టర్ ప్రభు మనోహర్‌దాస్, కమిటీ సభ్యులు విద్యాసాగర్, ఎల్‌స్పాన్, నాగభూషణం, గోన సదానందం పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకులకు సన్మానం



సుల్తాన్ బాషా, కరీంబాషా, పఠాన్ రియాజ్‌ను సన్మానిస్తున్న మైనారిటీ నాయకులు

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ సుల్తాన్‌బాషా, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కరీం బాషా, కార్యదర్శి పఠాన్ రియాజ్‌ను ఆదివారం కందుకూరు రోడ్డు సెంటర్‌లోని సుల్తాన్ కార్యాలయంలో మైనారిటీ విభాగం నాయకుడు షేక్ పటేల్ ఆధ్వర్యంలో సన్మానించారు. పటేల్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ నాయకత్వంలో కొండపిలో పార్టీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు తామంతా అండగా ఉంటామని చెప్పారు. షేక్ సలీం బాషా, షేక్ సలీం, షేక్ అబ్దుల్లా, షేక్ అబీద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.